
ప్రజాజ్యోతి

వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 25-05-2025 పేజీలు : 10

**నల్లగొండ టౌన్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకం ఎంతో మందికి లబ్ధిచేకూర్చింది. కొద్దికాలంలోని ఈ పథకం ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిం ది. అయితే భానుడి ప్రభావంతో వేలాది మంది వినియోగదారులు గడిచిన రెండు నెల ల్లో ఈ పథకానికి దూరమయ్యారు. రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రతకు విద్యుత్ వినియోగం పెరిగి మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. పరిమితికి మించి విద్యుత్ వినియోగం అవుతుండడంతో పలువురు ఉచిత విద్యుత్‌ను అందుకోలేకపోతున్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి మాత్రమే గృహజ్యోతి వర్తింపజేస్తుండగా, ఈ వేసవిలో వేలాది మంది అంతకు మించి వినియోగించడంతో బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. దీంతో వారిపై అదనపు భారం పడుతోంది. మార్చి నుంచి ఎండ ల ప్రభావం ఉండడంతో వినియోగదారులు ఈ పథకం నుంచి ఒక్కొక్కరూ దూరమవుతూ బిల్లులు కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. గడిచిన రెండు నెలలుగా జిల్లాలో ఎండలు మండుతున్నాయి. ఫిబ్రవరి నుంచే పగటి ఉష్ణోగ్రతలు పెరగ్గా, మార్చిలో 40 డిగ్రీల మార్కు దాటింది. ఏప్రిల్, మే నెలల్లో 41 నుంచి 42 డిగ్రీ ల వరకు ఎండలు పెరిగాయి. దీంతో జనం ఇళ్ల కే పరిమితమవుతున్నారు. ఫలితంగా కూలర్లు, ఫ్రిజ్‌ల వినియోగం పెరగడంతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగి విద్యుత్ మీటర్ రీడింగ్ 200 యూనిట్లు దాటుతోంది. దీనికి తోడు పిల్లలకు వేసవి సెలవులు రావడంతో వారు టీవీలకే అతుక్కుపోతున్నారు. ఈ ప్రభావం కూడా గృహ జ్యోతిపై పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో టీవీ, ఫ్రిజ్, బలుబ్బులు, ఫ్యాన్లు ఉంటే సాధారణంగా 120 నుంచి 150 వరకు యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతుంది.

# గృహజ్యోతిపై భానుడి ఎఫెక్ట్





మహబూబాబాద్ ప్రతి నిధి మే 24 (ప్రజా జ్యోతి):

అటవీ సమస్యలు ,పర్యావరణం, అడవులు, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానం (ఎఫ్ వో ఆర్.ఐ) విభాగం పై రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పి.ఆర్, ఆర్డి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తో కలిసి పూర్వ వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఫారెస్ట్ అధికారులు, ఆర్ ఆండ్ బి మరియు పంచాయతీరాజ్ అధికారులతో అటవీ సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

## అడవి ప్రాంతాలలో అభివృద్ధి పనులకు వెంటనే అనుమతులు ఇవ్వండి

- వివిధ జిల్లాల కలెక్టరులకు వీడియో కాన్ఫిరెన్స్ ద్వార అదేశాలు
- మంత్రులు సీతక్క, సురేక

6 లో..



## స్మశాన వాటికను పట్టించుకోండి

-ఇబ్బంది ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలు
-స్మశాన వాటికలో వసతులు కరువు

8 లో..

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి




**తొర్రూరు, మే 24 ( ప్రజా జ్యోతి ):**
ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27 మందిని బూటకపు ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని ఖండిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పార్టీ నాయకులు జాటోతు బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో హత్యాకాండలను కొనసాగిస్తుందన్నారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరిందని , ఆపరేషన్ ఆపివేయాలనిమేధావులు, ప్రజాస్వామికవాదులు మావోలతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదా. ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని, బూటకప్ ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ నరమేధాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులుఖండించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు క యాకూబ్ , లింగాల లింగాచారి, వల్లపు సాయిలు, తదితరులు పాల్గొన్నారు .

## ఆపరేషన్ సింధూర్ తో భారత్ సైన్యం సత్తాచాటింది

**తొర్రూరు, మే 24 ( ప్రజా జ్యోతి ):**ఆపరేషన్ సిందూర్ విజయం పురస్కరించుకుని భారత త్రివిధ దళాల కు వందనం చేస్తూ శనివారం తొర్రూరు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక రామకృష్ణ థియేటర్ నుండి వెంకటేశ్వర థియేటర్ వీ ం ద ం గా



కూరగాయల మార్కెట్ వరకు జాతీయ జెండాలను చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెహల్గాంవ్ వద్ద హిందువులపై ఉగ్రవాదుల దాడుల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఒకే ఒక్క రాత్రి లో పాకిస్థాన్ లో ఉన్న 9ఉగ్రవాద స్థావరాలను పూర్తి స్థాయిలో ద్వంసం చేయడం జరిగింది అని, సుమారు వంద మంది ఉగ్రవాదుల ను అంతమొందించారని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ భారత్ పై దాడికి యత్నిస్తే వెంటనే వారి మిసైళ్ళను మన త్రివిధ దళాల డ్రోన్ లు,క్షిపణులతో కూల్చివేశారని , తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధం చేసి భారత్ ముందు మోకరిల్లేలా చేసి , ఉగ్రవాదం,పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో తప్ప మరే విషయం లో చర్చలు లేవంటూ గట్టి హెచ్చరికలు చేశారు అని, పహెల్గాం లో భారత మహిళల సింధూరం చెరిపేసిన ఉగ్రవాదుల ను అంతం చేయడానికి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ పై పెద్ద ఎత్తున మన త్రివిధ దళాలు దాడులు చేసి పద కొండు ఏర్ భేస్ లు ద్వంసం చేసి పాక్ ఆర్మీ ని కోలుకోలేని రీతిలో దెబ్బ తీసి ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా మరోసారి నిరూపించింది అని తెలిపారు. భారత సైన్యానికి సంఘీభావం గా ప్రతీ భారతీయుడు విధిగా ఈ తిరంగా ర్యాలీ లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సౌడ రమేష్,లేగా రాం మోహన్ రెడ్డి, గాదె రాంబాబు,కర్ర శ్రీనివాస్ రెడ్డి,కొలుపుల శంకర్, పల్లె కుమార్,పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, సాయిని ఝాన్సీ,అలిసేరి రవిబాబు, భాస్కర్ నాయక్,యాకాంభరం,జంజిరాల నాగరాజు,దొంగరి మహేందర్, సంతోష్, నవీన్, శివ,యాకయ్య,గంధం రాజు ,భరత్,రవి, విష్ణు, శేఖర్ సురేష్,విజయ్ కుమార్,విజయ, మహేష్,వినయ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి కార్యక్రమం ద్వారా పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రేరణ

**కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 11 మండల కేంద్రాల్లో విఫలమైన విద్యార్థులకు అవగాహన తరగతుల నిర్వహణ.**



**నర్సంపేట,24 మే, ప్రజాజ్యోతి:**
ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల్లో ప్రోత్సాహం, ప్రేరణ కల్పించడానికి ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదవ తరగతి పరీక్ష రాసి ఫెయిల్ అయిన 649 మంది విద్యార్థులకు శనివారం జిల్లావ్యాప్తంగా గీసుగొండ, సంగెం, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపూర్, నల్లబెల్లి, నెక్కొండ మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారుల సహకారంతో విద్యార్థులకు అధికారులు, నిపుణుల చేత ప్రత్యేకంగా ప్రేరణ, అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. పదవ తరగతిలో విఫలమైన పిల్లలు నిరుత్సాహపడకూడదని, విఫలం విజయానికి తొలిమెట్టు అని,వైఫల్యం అనేది మనల్ని మరింత మెరుగుపరుచుకోవడానికి ఒక అవకాశమని,ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని,భవిష్యత్తును నిర్ణయించదని, విద్యార్థుల తల్లిదండ్రులు స్నేహితుల సహకారంతో మళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణం కావాలన్నారు. జీవితం అంటే కేవలం మార్కులే కాదని, అసలు అవి దేనికి ప్రామాణికమే కాదని, ఫెయిల్ అయినంత మాత్రాన ఓడిపోయినట్లు కాదని, మేధావులు క్రీడాకారుల వ్యాపారులు పరీక్షల్లో తప్పిన వారే అని, విఫలానికి కారణాలు తెలుసుకొని ఓడిపోయిన ప్రతిసారి కసితో చదివి విజయం సాధించాలని విద్యా నిపుణులు, అధికారుల ద్వారా విద్యార్థులకు ప్రేరణ కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో 11 మండలాల మండల ప్రత్యేక అధికారులు డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేష్, మండల విద్య శాఖ ఆధికారులు ,ప్రాధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి లక్ష్యంగా అసత్య కథనాలు ప్రచురించటం బాధాకరం

**-నాటి ప్రభుత్వ నిబంధనల మేరకే భూములు కొనుగోలు**

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, మార్కెట్ డైరెక్టర్ అధికార ప్రతినిధి దేశగాని నాగరాజు**

**జనగామ (కొడకండ్ల) మే 24 (ప్రజాజ్యోతి) :**
ఇటీవల కొన్ని మీడియా సంస్థలు పలు రాజకీయ పార్టీ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డిని లక్ష్యంగా చేసుకొని అసత్య కథనాలు ప్రచురించడం బాధాకరమని కొడకండ్ల కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు మసురం రవీందర్, వ్యసాయ మార్కెట్ డైరెక్టర్ అధికార ప్రతినిధి దేశగాని నాగరాజు శనివారం అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన భూముల కొనుగోలు లావాదేవీల గురించి వచ్చిన వార్త పూర్తిగా అపోహలపై ఆధారపడి ఉందని వారన్నారు. ప్రజధారణ కలిగిన ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలైన ఝాన్సీ రాజేందర్ రెడ్డి, 2017లో తమ కుటుంబ,నియోజకవర్గ ప్రజల అవసరాల కోసం చట్టబద్ధంగా భూములు కొనుగోలు చేశారని. ఈ లావాదేవీలు పూర్తి పారదర్శకతతో, చట్టానుసారం జరిగినవని. ఎలాంటి అక్రమ పెట్టుబడులు లేవని వారు అన్నారు. ఈ కథనాన్ని ఒక రాజకీయ పార్టీ నాయకుని కనుసన్నల్లో మెదులుతున్న పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తి చేస్తున్న దుష్ప్రచారాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. మా నాయకురాలికి వ్యతిరేకంగా రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు అబద్ధాలను ప్రచారం చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాసేవ కొరకు కొనుగోలు చేసిన భూమి పై కొంత మంది కుట్రదారులు చేస్తున్న కుట్రలను త్వరలోనే చేదిస్తామన్నారు. 2017 లో అప్పటి ప్రభుత్వం అన్ని నిబంధనలను పరిశీలన చేశాకే ఝాన్సీ




రాజేందర్ రెడ్డి కొనుగోలు చేశారని నాగరాజు అన్నారు. ఈ విషయంలో తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బాధ్యతాయుతంగా. వ్యవహరించకుండా తప్పుడు సమాచారంను కోర్టుకందించిన దామోదర్ రెడ్డికి తగిన సమాధానం ఇస్తామని నాగరాజు మీడియా సంస్థలతో అన్నారు. దామోదర్ రెడ్డి ఆయన వెనుకున్న నాయకులు ఝాన్సీ రెడ్డిని కావాలని తమ వ్యక్తిగత ప్రచారం కొరకు ఇలాంటి తప్పుడు కథనాన్ని అల్లి కోర్టుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. 2017 లో అప్పటి ప్రభుత్వం సంబంధిత అధికారులు ఫెమ నియమ నిబంధనల మేరకే ఝాన్సీ రెడ్డి దరఖాస్తును గౌరవించి భూములు కొనుగోలు చేసేందుకు అనుకూలంగా వ్యావహరించిందని ఆయన అన్నారు. దుష్ట శక్తులు వెంటనే స్పందించి కల్లు తెరిచి నోటీసులు వెనక్కి తీసుకుని, ఝాన్సీ రాజేందర్ రెడ్డి గౌరవాన్ని కాపాడేందుకు మన్ననతో క్షమాపణలు చెప్పాలి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్లా పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి

**ఖానాపురం మే 24 ( ప్రజా జ్యోతి ):**
ఖానాపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఆత్మీయ సోదరుడు బాషాబోయిన వెంకటేష్ సోదరుడు బాషాబోయిన గణేష్ - తేజశ్వని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నల్లబెల్లి బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్ బీజేవైఎం జిల్లా నాయకులు కొంకిసా విగ్నేష్ ,జూలూరి మనీష్ మండల నాయకులు ఖలీల్ తదితరులు



పాల్గొన్నారు.

# గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోలి

## నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సిపిఎం పట్టణ కమిటీ

**నర్సంపేట,ప్రజాజ్యోతిః** గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోలని సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 601/1/1 గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసులను 24-06-2025 రోజున తెల్లవారు జామున సుమారు 3.30 నిమిషాలకు కాకతీయ నగర్ గ్రామానికి చెందిన భూస్వామి భైరబోయిన వెంకటయ్య. తండ్రి: బాలయ్య మరియు తన కుమారులు విజయ్, రాంప్రసాద్, బాలకిషన్ మరియు గుర్తు తెలియని వ్యక్తులు 4 గురు వ్యక్తులు మహేంద్ర




టి యు 300 కారు లో గుడిసె వాసుల మీద దాడి చేయడానికి మారణాయుధాలతో వచ్చినారు వారిని గుడిసెలో నివాసం ఉంటున్న ఒక మహిళా చూసి గట్టిగ అరవగా గుడిసెలో నివాసం ఉంటున్నవారు అందరూ లేసేవరికి గుడిసెలు ఎలా ఖాళీ చెయ్యరో మీ సంగతి చూస్తా అంటూ అక్కడినుండి కారులో పారిపోవడం జరిగింది అన్నారు. గతంలో కూడా ఒకసారి మారణ ఆయుధాలతో దాడి చేసి గుడిసెలను కాలబెట్టిన ఘటనలో వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, అత్యాయత్నం కేసు ఉన్న వారిలో మార్పు రావడం లేదు. ఇప్పటికైనా మాకు రక్షణ కల్పించి అర్ధరాత్రి మా పై దాడికి ప్రయత్నం చేసిన వారిపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**(జనగామ) కొడకండ్ల, మే 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా శనివారం జన్మదిన వేడుకలు కొడకండ్ల పాపన్న గౌడ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవెల్లి వెంకటస్వామి పిలుపు మేరకు ఏర్పాటు చేశారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కొడకండ్ల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మసురం రవీందర్ కేక్ కట్ చేసి మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని రవీందర్ పిలుపునిచ్చారు. మహేష్ కుమార్ గౌడ్ విద్యార్థి దశ నుంచి రాజకీయ జీవితంలో కొనసాగుతూ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నత పదవుల్లో సేవలందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గ నాయకుడు



దేశగాని హరగోపాల్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరగాని కార్తీక్ గౌడ్, కోల నరేష్, భూక్య వీర్య నాయక్, నాయని కనకయ్య, మోకిరాల యాకేష్, సక్రు, ధరావత్ రవి, బానోతు హుస్సేన్, కునూసోత్ యాకన్న, నరేందర్, నిరంజన్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకం దార్ల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలి

## జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్

**మహబూబాబాద్ ప్రతి నిధి మే 24 (ప్రజా జ్యోతి):** గొర్రెలు మేకల సహకార సంఘం గ్రామ సంగం ఎన్నికలు వెంటనే జరపాలని అలగే మహబూబాబాద్ మండలానికి పర్మినెంట్ పశువైద్యాలను నియమించి పశువులకు వైద్యం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలో ప్రజాసంఘాల కార్యాలయంలో పట్టణ సొసైటీ అధ్యక్షులు దేవనబోయిన మల్లేష్ అధ్యక్షతన టౌన్ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య బొల్లం అశోక్ లు పాల్గొని మాట్లాడుతూ, గ్రామాలలో గొర్రెలు,మేకల సహకార సంఘం గ్రామ సొసైటీ ఎన్నికలు సమయం అయిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని, దానివలన గ్రామ సొసైటీలన్నీ కూడా కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో పర్మినెట్ పశు వైద్యులు లేకపోవడం వలన పశువైద్యం కి ప్రైవేటు వారిపై ఆధార పడాల్సిన పరిస్థితి వస్తుందని దాని వలన వేల రూపాయలు రైతులు నష్టపోతున్నారని అన్నారు. పశు సంవర్ధక శాఖకు సరైన నిధులు కేటాయించి, సరిపోను మందులు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే గత రెండు




సంవత్సరాలుగా గొర్రెల మేకలకు నటల మందు రాకపోవడం వల్ల గ్రామాల స్థాయిలో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దూదిమెట్ల మోహన్రావు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ పట్టానా నూతన కమిటీ ఎన్నికః**నూతన కమిటీని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.

గౌరవ అధ్యక్షులు దేవనబోయిన మల్లేష్, అధ్యక్షులు గండ్రకోటి కుమార్, ప్రధాన కార్యదర్శి మానుక సురేందర్, ఉపాధ్యక్షులు అమ్మడగాని రఘు, సోమనబోయిన లింగయ్య, చెట్ల రాములు, కోడి మురళి, సహాయ కార్యదర్శి దేవన బోయిన శ్రీను, ఎర్ర శీను, రేఖ నవీన్, కోశాధికారి ఎడ్ల శీను, గౌరవ సలహాదారులుగా రేఖ దేవేందర్, కోడి శ్రీను, నేతుల వెంకన్న, ఆమడగానీ దామోదర్, నాయకులు మానక శ్రీను, మహేష్ రాములు వెంకన్న శ్రీను చందా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా ఇసుక దందా

## పట్టించుకోని అధికారులు

## అనుమతి లేకుండా వేరే ప్రాంతానికి తరలి పోతున్న ఇసుక



**కోడకండ్ల మే 24(ప్రజా జ్యోతి):** కోడకండ్ల మండలంలోని పరిసర ప్రాంతాలలో ఇసుక అక్రమంగా రవాణా జోరుగా సాగుతుంది.అక్రమార్కులకు ఇసుక దందా కాసుల పంట పండిస్తోంది.కొందరు వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా వాగులో నుంచి ఇసుకను తీసుకొచ్చి గ్రామ పరిసర ప్రాంతాలలో నిల్వ చేసి రాత్రి సమయంలో ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు.వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు,రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.మండలంలోని బోడోనికుంట తండా గ్రామంలో నిల్వ చేసిన ఇసుకను అర్ధరాత్రి చుట్టూ పక్కల గ్రామాలకు తరలిస్తున్నారు.అక్రమార్కులు ట్రాక్టర్ ఇసుకను గ్రామాల్లో రూ.3 వేలు,ఇతర ప్రాంతాలకు అయితే 5 వేలు కు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.స్థానికులు కానీ మిగతా గ్రామస్తులు కానీ పిర్యాదు ఇస్తే తప్ప అధికారులు దాడులు చెయ్యడం లేదు.ఇసుక రవాణా చేస్తున్న ఇసుక మాఫియాపై పోలీసులు,రెవెన్యూ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవట్లేరు.ఇకనైనా అధికారులు స్పందించి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నా ఇసుకాసురులు అడ్డుకుంటారేమో చూడాలి.

# గ్రామపాలన అధికారుల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ ప్రతి నిధి మే 24 (ప్రజా జ్యోతి):** ఆదివారం జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే జి.పి.ఓ పరిక్ష ఏర్పాట్లను రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. పరీక్ష కేంద్రం దగ్గర లోని నోటీస్ బోర్డులో సీటింగ్ అమరికను పరిశీలించారు. ఈ సీటింగ్ అమరిక తరగతి గదిలోని సీటింగ్ ఒకేలా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా చూడాలన్నారు. పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, స్థానిక ఎం.ఆర్.ఓ చంద్ర రాజేశ్వర్, పట్టణ సి.ఐ పి.దేవేందర్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, ఈ.డి.యం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ(యు) గా ఐక్యత కోరుతుంటే ఎంసిపిఐ గా మహాసభలు జరపటం ఐక్యతకు విఘాతం

**ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరుతో కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**

**ఎంసిపిఐ(యు) వరంగల్ ఉమ్మడి జిల్లా విస్తృత సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

**నర్సంపేట,ప్రజాజ్యోతి:** ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఐక్యతకు కృషి చేస్తుంటే స్వార్ధ ప్రయోజనాల కోసం ఎం సి పి ఐ పేరుతో మహాసభ నిర్వహించడం సరైంది కాదని తక్షణమే అలాంటి పద్ధతులు మానుకోకపోతే ఉపేక్షించేది లేదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈరోజు వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మార్క్సిస్టు మహానాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారు నిర్మించిన ఎంసిపి, ఎంసిపిఐ మరియు ఎంసిపిఐ(యు) పార్టీలను పార్టీ కార్యక్రమానికి క్రమశిక్షణకు కట్టుబడి నిర్మాణాయుతంగా నిలబడిన వారసులకు మాత్రమే ఉచ్చరించి ఉపయోగించుకునే అర్హత ఉంటుందని ఈ క్రమంలో కమ్యూనిస్టుల ఐక్యత రిత్యా ఎంసిపిఐ నుండి ఎంసిపిఐ(యు)గా అవతరించి దేశవ్యాప్తంగా పనిచేస్తున్నదని ఇతర కమ్యూనిస్టు పార్టీలతో ఐక్యత కోసం శక్తికి మించి కృషి చేస్తున్నామని ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ క్రమశిక్షణకు లోబడకుండా వెలివేయబడి గత దశాబ్ద కాలంలో తమ ఇష్టానుసారంగా పనిచేస్తూ పాలక పార్టీలకు లొంగిపోతూ ఇప్పుడు మళ్లీ కొత్తగా మోర్తాల చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పార్టీ ప్రథమ మహాసభలంటూ ప్రజలను గందరగోళపరుస్తూ ఓంకార్ ఎన్నో ఆశలు ఆశయాలతో ఆకాంక్షలతో నిర్మించిన పార్టీని వారి ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ నుండి విడిపోయిన వ్యక్తులు అందరిని ఐక్యం చేసే దిశలో ప్రత్యేక కృషి జరుగుతున్న సందర్భంలో ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా వరంగల్ లో చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పేరుతో మహాసభలు నిర్వహించడం




సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టుల ఐక్యత ఓంకార్ ఆశయాలపై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఎంసిపిఐ పేరుతో జరిపే మహాసభలను రద్దు చేసుకొని కలిసి రావాలని కోరారు. లేకపోతే ఓంకార్ ప్రస్తావన లేకుండా ఫోటో వాడకుండా ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరు తీసివేయాలని అలా జరగని పక్షంలో తగిన విధమైన కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. మార్క్సిస్టు పద్ధతులకు,ఓంకార్ కలలు కన్నా రాజ్యస్థాపనకు నిర్మాణాయుత పోరాటాలకు పార్టీ కార్యక్రమానికి కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎంసిపిఐ(యు) తగిన విధమైన గుర్తింపు గౌరవాన్ని ఇస్తుందని ఆదిశలో కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కంచ వెంకన్న నీల రవీందర్ కన్నం వెంకన్న నర్ర ప్రతాప్ కుసుంబ బాబూరావు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి సుంచు జగదీశ్వర్ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ రాజా సాహెబ్ ఐతం నాగేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య కలకోట్ల యాదగిరి మంద భద్రయ్య నలివెల రవి తదితరులతోపాటు వివిధ జిల్లాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**-జెసిపి ఎక్కి ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**-2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.**

**బయ్యారం,, మే 24. ప్రజా జ్యోతిః** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహాయ సహకారాలతో 10 రోజుల క్రితం కొత్తపేట- గంధంపల్లి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా అభివృద్ధి చేయాలని విన్నవించుకున్నారు. అందులో భాగమే ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా తీర్చిదిద్దేందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి శనివారం మినీ ట్యాంక్ బాండ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా జెసిపి ఎక్కి వారి చేతులమీదుగా ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి 2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో రామాలయం, హనుమాన్ టెంపుల్ కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే గ్రామాన్ని



పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గంధంపల్లి కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బోడ సాయి వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,కడియాల వెంకటరామయ్య, గోపాల్ ,కారుబోతుల రాంమ్మూర్తి అన్నపూర్ణ, సురేష్, , శివ, రవి,శీను, రాజు, రామయ్య, దుర్గారావు, పుల్లన్న, పుల్లూరి బాలకృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులులి

**బయ్యారం మే 24 ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్. నాగరాజుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వక కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు గాడుదల కేతమల్లు, దూదిమెట్ల మోహన్ రావు యాదవ్ ,సొసైటీ డైరెక్టర్ బండారి మల్లయ్య యాదవ్



,నద్దునూరు లింగయ్య ,కోడి వీరన్న ,తొట్టి అశోక్ ,వీరబోయిన సంపత్ ,కోడి శీను ,రాసమల్ల గణేష్ ,రామచంద్రాపురం మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలబోయిన వెంకటేశ్వర్లు కలిసి ఎమ్మార్వో ని శాలువాతో సత్కరించారు..

# నంబాల ఎన్ కౌంటర్ పై న్యాయవిచారణ జరపాలి

**తొర్రూరు, మే 24 ( ప్రజా జ్యోతి ):** సిపిఐ మావోయిస్టు పార్టీ అఖిలభారత కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలని తొర్రూర్ మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి



కొత్తపల్లి రవి, సిపిఎం మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరులోని అమరవీరుల స్తూపం వద్ద ఎన్కౌంటర్ల పేరుతో ఆదివాసీలు, అమాయక ప్రజలను చంపటం ఆపాలి అమరులకు జోహార్లు అంటూ వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టులు కోరినట్టుగా శాంతి చర్చలు జరపటానికి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని వారు ప్రశ్నించారు. శత్రుదేశం అయిన పాకిస్తాన్ తో సైతం యుద్ధం విరమించి చర్చలు జరపటానికి సిద్ధపడిన కేంద్ర ప్రభుత్వానికి మన దేశ ప్రజలు, రాజ్యాంగం ప్రకారం సర్వహక్కులు ఉన్న ఈ దేశ మావోయిస్టులతో చర్చలు ఎందుకు జరపరని ప్రశ్నించారు. మధ్య భారతదేశంలోని అపార ఖనిజ సంపద,గనులు ఈ దేశ ప్రజల ప్రయోజనాలు, వారి అభివృద్ధి కోసం కాకుండా ప్రజలను వంచిస్తూ కార్పొరేట్ భవన జాతి కంపెనీల లాభాల కోసం ఒప్పందాలు చేసుకుంటున్న దుర్మార్గమైన పరిస్థితిని ప్రశ్నించినందుకే అమాయక ఆదివాసి ప్రజలను చంపుతున్నారని ఆరోపించారు. వెనుకబడిన ప్రాంతాలైన ఏజెన్సీలలో అమాయక ఆదివాసి ఏరియాలలో వారి రక్షణ కోసం పెస చట్టం, భారత రాజ్యాంగంలోని 5 షెడ్యూల్,1/70 లాంటి ఎన్నో చట్టాలు ఉన్నా వాటిని లెక్కచేయకుండా భారత ప్రభుత్వం సాగిస్తున్న అప్రకటిత యుద్ధాన్ని విరమించాలని అన్నారు. ఈ దేశంలో నిరుద్యోగం పేదరికం ఆకలి చావులు వలసలు కుల లింగ వివక్షతలు,ఆధిపత్యం లాంటి సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుందని దానిని లేకుండా చేయటం ఎవరి తరం కాదని వారు అన్నారు. పేద ప్రజలపై సాగుతున్న దోపిడీ అణిచివేత పీడనాలను ఐక్యంగా ఎదిరించే చైతన్యం అందించేదే కమ్యూనిస్టు భావజాలం అని దానిని సహించలేని బిజెపి ఆర్ఎస్ఎస్ సంపరివారశక్తులు రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రజలను నిర్మూలించే కార్యక్రమాన్ని చేపడుతున్నారని ఆరోపించారు. వ్యక్తులను చంపటం ద్వారా రాబోయే విప్లవాన్ని ఆపలేరని ఆ సమస్యలను పరిష్కరించడమే తప్ప బాధిత ప్రజలు తమకు తోచిన పద్ధతులలో తిరగబడతారని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్రెడ్డి, ఘోర స్వామి, రైతు సంఘం నాయకులు గజ్జి యాకయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్, యు సి ఐ జిల్లా నాయకులు అరవపల్లి వెంకన్న, మాచర్ల మురళి, త్వరలో మున్సిపల్ అధ్యక్షుడు మంగళపెల్లి రామస్వామి, సిపిఎం నుండి దిమిటి రవి తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళ నంలో పాతగ్యాపకాలు

**పాలకుర్తి మే 24/ ప్రజా జ్యోతి /** మండలంలోని గూడూరు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో 1997-98 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. 28 సంవత్సరాల క్రితం తాము




చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని బాల్య స్నేహితులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్య బోధించిన గురువులకు మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎక్కడెక్కడో స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతగానో సంతోషంగా ఉందని తెలిపారు. పూర్వ గురువులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రఘుపతిరావు, ఉపేందర్ రావు, రామచందర్, ఆగయ్య, పి.ఈటి తిరుమలయ్య,తో పూర్వ విద్యార్థులు కొండపర్తి విష్ణుమూర్తి, గుగ్గిళ్ళ ఎల్లయ్య, మంద భాస్కర్, కొండ శ్రీకాంత్, బొమ్మల సతీష్, గుగ్గిళ్ళ దేవేందర్, మాచర్ల రమేష్, గుగ్గిళ్ళ శంకర్, జినుకల ఉమా రాణి, మాధవి, రమా, రజిత, సంధ్య, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుబ్బక్కపల్లి లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవం



**టేకుమట్ల మే 24 (ప్రజాజ్యోతి న్యూస్:** సంస్థాగత ఎన్నికల సన్నద్ధంలో భాగంగా పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి నూతన గ్రామ కమిటీల నియామకం చేయాలని అలాగే ఏ ఎన్నిక వచ్చిన కలిసికట్టుగా పార్టీ విధానంలో ముందుకు వెళ్ళాలని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడాలని సూచిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్,స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి,ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ సలహాలతో అంకుషాపూర్ ఎంపిటిసిల పరిధి ఇంఛార్జి లు సీనియర్ నాయకులు సంగి రవి, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ఆధ్వర్యంలో సుబ్బక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు-రాసమల్ల రవిందర్,అధ్యక్షులు తోట మొండయ్య,ఉపాధ్యక్షులు సముద్రాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి బొడ్డు కుమార్,కార్యదర్శి గూడెల్లి రాజయ్య,కోశాధికారి రేణుకుంట్ల లక్ష్మన్,సహాయ కార్యదర్శులు తాటికొండ మొగిళి, ప్రచార కార్యదర్శులు ఊరుగొండ కిషన్,సుంకరి శ్రీను కార్యవర్గ సభ్యులు ఊరుగొండ సమ్మయ్య, రాయమల్ల(చిన్న) భద్రయ్య,సముద్రాల రాజయ్య,చల్ల రాజమల్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పారిపెల్లి స్వామి,నల్ల సారయ్య,రాజయ్య, రామయ్య,సుమన్,రాజు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించిన ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే24:** శుక్రవారం రాత్రి కాళేశ్వరంలో కురిసిన భారీ వర్షానికి పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ పాయింట్లు బురదమయం కావడంతో రాత్రికి రాత్రే రంగ%శీ%లోకి దిగిన కలెక్టర్, రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సమన్వయంతో యుద్ధ ప్రాతిపతికన చర్యలు చేపట్టి కొన్ని ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ ప్రదేశాలను సిద్ధం చేశారు. శనివారం వేలాది వాహనాల్లో లక్షలాదిగా భక్తులు తరలి రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో రంగంలోకి దిగిన ఎస్పీ కిరణ్ ఖరే కాలినడకన, ఏఎస్పీలు చేతన్ నితిన్, రాహుల్ రెడ్డి, సిఐ రామచందర్ రావుతో కలిసి కాళేశ్వరం నుంచి అన్నారం వరకు ట్రాఫిక్ జామ్ మార్గాన్ని వర్షంలో తడుస్తూ, సిబ్బందికి వాకి టాకీ ద్వారా ఎప్పటికప్పుడు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ, ట్రాఫిక్ పునరుద్దరణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు లక్షలాదిగా తరలివస్తుండడంతో పాటు పుష్కర స్నానానికి మరో రెండు రోజులే మిగిలి ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలిస్తున్నారని, భక్తుల భద్రతా, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, పోలీసు యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పుష్కరాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా సురక్షిత ప్రయాణాలు చర్యలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలలోనే ఉన్నతమైన విద్య

### కొత్తగూడ ఎస్ఐ కుషకుమార్ ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ



**కొత్తగూడ మే 24 (ప్రజా జ్యోతి:** గత ఐదు రోజులుగా కె జి బి వి(పోలారం) పాఠశాలలో జరుగుతున్న కొత్తగూడ, గంగారం మండలం లోని ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణా శిబిరం నిర్వాహకులు కొత్తగూడ ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.... బడులు తెరిచే నాటికి పిల్లల నమోదు శాతం పెంచాలని సూచించారు. నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా.... పిల్లల్లో నైపుణ్యాలు సాధించడంతో పాటు తల్లిదండ్రుల్లో భరోసా నింపాలని సూచించారు. అలాగే రిసోర్స్ పర్సన్స్ భోధించిన అంశాలను ఉపాధ్యాయులు పాఠశాలల్లో పటిష్టంగా అమలు చేయాలని గంగారం ఎం ఈ వో ఆరోజు రమాదేవి తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న కొత్తగూడ ఎస్సై కుశ కుమార్ పిల్లలకు ప్రాథమిక స్థాయి నుంచే సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సోషల్ మీడియాకు వారిని దూరంగా ఉంచాలని కొత్తగూడ ఎస్సై కుశకుమార్ తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ బత్తుల శ్రీనివాస్, సువర్ణపాక కృష్ణ, సంపత్ రావు, అరుణ, రామ చందర్, లక్ష్మీ, రాము, వేణు, ఆది నారాయణ, సంపత్ కుమార్, సౌజన్య, స్రవంతి, హిమబిందు లను సన్మానించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లెల సాంబయ్య, ఆనందరావు, కన్నయ్య, చంద్రయ్య, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సి ఆర్పీలు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు నివారించాలి

### లింగ నిష్పత్తి ని పెంచలి

### జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్.

**మహబూబాబాద్ ప్రతి నిధి మే 24 (ప్రజా జ్యోతి):** శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పి. సి. పి.ఎన్.డి.టి ఆక్ట్ ల పై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని, ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డాక్టర్ జగదీశ్వర్ పీడియాట్రిషన్, నగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్. మీనాక్షి గైనకాలజిస్ట్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవని , ఐసిడిఎస్ సూపర్వైజర్ వాహిని, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, హెచ్ ఈ ఓ లోక్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, అరుణ్, మనోహర్ ఎల్. డి కంప్యూటర్స్, సిసి అనిల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని వచ్చిన జవానుకు సన్మానం



**బయ్యారం,మే 24. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన షేక్ ఖాసిం,యాకుబ్ బీ దంపతుల కుమారుడు షేక్ అజహార్ ఆర్మీ లో ఉద్యోగంలో చేస్తు ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని తన స్వగ్రామం కు వచ్చాడం. విషయం తెలుసుకున్న పిఆర్ టియు మండల అధ్యక్షులు మోహన్ నాయక్,ఎమ్ఈఓ దేవేంద్ర చారి ఆధ్వర్యంలో బయ్యారం బాలుర ఉన్నత పాఠశాలలో షేక్.అజహార్ ఘనంగా సన్మానించారు. జవాన్ గురించి,ఆయన కుటుంబ యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జవాన్ అజహార్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొనడం బయ్యారం బిడ్డగా మహబూబాబాద్ జిల్లా వాసిగా చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, రామారావు,భాస్కర్,రమేష్,కిరణ్ సింగ్, శ్రీరామ్,భాస్కర్చారి,సాదిక్పాషా,వసంతకుమారి,తారాబాయి,సరస్వతి,శ్రీలత,అరుణ, సంధ్యారాణి,విజయశాంతి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

### -ఎస్సై మౌనిక



**బయ్యారం,మే 24. ప్రజా జ్యోతి:** సైబర్ క్రైం నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బయ్యారం పిఎస్ఐ మౌనిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు అంబేద్కర్ సెంటర్ లో పిఎస్ఐ మౌనిక మాట్లాడుతూ సైబర్ క్రైం,వాట్సప్ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ఫోన్ చేసి తాము అధికారులమంటూ ఎవరు ఫోన్ చేసి అడిగినా ఎలాంటి ఓటిపిలు అడిగినా, డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినా సైబర్ క్రైమ్ వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడవి ప్రాంతాలలో అభివృద్ధి పనులకు వెంటనే అనుమతులు ఇవ్వండి

**-వివిధ జిల్లాల కలెక్టరులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వార అదేశాలు**

**-మంత్రులు సీతక్క, సురేక**





**మహబూబాబాద్ ప్రతి నిధి మే 24 (ప్రజా జ్యోతి):**
అటవీ సమస్యలు ,పర్యావరణం, అడవులు, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానం (ఎఫ్ వో ఆర్.ఐ) విభాగం పై రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పి.ఆర్, ఆర్డి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తో కలిసి పూర్వ వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఫారెస్ట్ అధికారులు, ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ అధికారులతో అటవీ సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో పంచాయతీ, ఆర్ అండ్ బీ, మౌలిక వసతుల కల్పన సంబంధిత పనులకు అటవీ శాఖ అనుమతులకి ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంజిల్లా కలెక్టరేట్ టి.ఎస్.స్వాన్ వీడియో కాన్ఫరెన్స్ లో హాలునుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ సంబందిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.హాజరైన ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ ఈ రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏ, ఎం ఎల్సీ, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయి అటవీ, అభయారణ్య చట్టాల కారణంగా కొన్ని జిల్లాల్లోని ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదురహదారి సదుపాయం లేకపోతే ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయి అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయిఆదివాసీలు ఆదిమ మానవులగానే మిగిలిపోతారు.వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకు పోతున్నాయిఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని అన్నారు.అడవి చట్టాలను ఉల్లంగించాలని చెప్పడం లేదు రహదారులు వేయనీయకపోతే అభివృద్ధి మరియు అలగేవన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని కాపాడొచ్చు అన్నారు.ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగా నైతే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలను అమలు చేయాలని కోరారు.ప్రజల సౌకర్యార్థం అటవీ అభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయి. వాటిని వర్తింపజేసి ములుగు, అదిలాబాద్ ,భద్రాద్రి కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించండి.జిల్లా లోని కొత్తగూడ మండలం నుండి దుబ్బతండ కు వెళ్లేందుకు రోడ్డు సదుపాయం కల్పించాలని అన్నారు.**రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ** అధికారులు పనులకు సంబందించిన ప్రపోజల్స్ తో మూడు రోజుల్లోగా నివేదికలు తయారు చేసి ఇవ్వాలని, అదే విధంగా పనులకు సంబంధించి టెండర్లు ఇవ్వాలని, ఒక వేల ఇచ్చిన టెండర్ల కాలవ్యవది పూర్తి అయినట్లయితే రీ టెండర్లకు అవకాశం ఇవ్వాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, సంబందిత ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యాసామర్ధ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి




**గణపురం ప్రజాజ్యోతి మే 24:**
ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విద్యాసామర్ధ్యాల పెంపునకు కృషి చేయాలని మండలంలోని చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ అన్నారు ఐదు రోజుల పాటు చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధిగా ఆయా పాఠశాలల్లో అమలు చేసి విద్యాసామర్ధ్యాల పెంపుకు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ముందజ లో నిలపాలని పేర్కొన్నారు ఐదు రోజులపాటు బయో ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్లు శక్తి వంచన లేకుండా కృషి చేసి సామర్ధ్యారిత బోధన కెపాసిటీ బిల్డింగ్ చేశారని ప్రయోగాలు టి.ల్ ఎం ల తయారీ యూనిట్ ప్లాన్ లెసన్ ప్లాన్ అకాడమిక్ స్టాండర్డ్స్ హాట్ ఫుల్ ఎస్ లైఫ్ స్కిల్స్ తదితరల మీద శిక్షణ ఇవ్వడం జరిగిందని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జీవశాస్త్రం భౌతిక శాస్త్ర రిర్సర్స్ సంకోజు సతీష్ కుర్రి శ్రీనివాస్ ఈ కుమారస్వామి మామిడి సురేష్ భజన్ నాయక్ అనిల్ కుమార్ గోనె శ్రీనివాస్ సుమన్ పాల్గొనగా శిక్షణలో సుమారు 230మంది శిక్షణ పొందారని పేర్కొన్నారు శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము ఐదు రోజులపాటు చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణలో భౌతిక జీవశాస్త్రము మీద ఎన్నో విషయాలు నేర్చుకున్నామని గతంలో కంటే ఈసారి శిక్షణ భిన్నంగా ఉందని వేసవి ఎండను సైతం లెక్కచేయకుండా శిక్షణ కార్యక్రమానికి సకాలంలో హాజరై పూర్తిస్థాయిలో శిక్షణ పొందామనే సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ శిక్షణ లో బాపు రావు బయాలజీ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి డా మార్క వీణా వాణి కామిడి సతీష్ రెడ్డి కుసుమ వెంకటేశ్వర్లు బిల్లా రఘునాథ్ రెడ్డి రాజ బాబు తంగళ్ళ పల్లి కుమార్ స్వామి రేగూరి శుభాకర్ రెడ్డి వేల్పుల రాజు పద్మజ పాకాల శ్రీనివాస్ రెడ్డి బొమ్మ తిరుపతి రెడ్డి కొమ్మ జ్యోతి వసుధ ప్రియ కొండ శ్రీనివాస్ గొట్టె ముక్కుల రవి భీమేశ్వర్ రాచకొండ భాస్కర్ ఆనంద్ రమేష్ పాల్గొన్నారు రిసోర్స్ పర్సన్స్ ను కోర్స్ డైరెక్టర్ అశోక్ టీచర్లు సన్మానించారు.

# టి యు ఎఫ్ ఆధ్వర్యంలో జవాన్ కు ఘన సన్మానం



**బయ్యారం మే 24 ప్రజా జ్యోతి:**
ఆపరేషన్ సింధూరులో పాల్గొన్న జవాన్ అజహర్ కి మహబూబాబాద్ టి యు ఎఫ్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానంబయ్యారం: మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ కు చెందిన షేక్ ఖాసిం, యాకుబ్బీ దంపతుల కుమారుడు ఆర్మీ జవాన్ షేక్ అజహర్ ఆపరేషన్ సింధూరులో పాల్గొని తిరిగి వచ్చిన సందర్భంగా బయ్యారం మరియు గార్ల మండలం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జవాన్ యొక్క కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జవాన్ అజహర్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ లో పాల్గొనడం, బయ్యారం బిడ్డగా, మహబూబాబాద్ జిల్లా వాసిగా, ఒక భారతీయుడుగా తనకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండలం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ మండల అధ్యక్షులు, మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి, గార్ల మండల అధ్యక్షులు షేక్ జానిమియా,భీమన పల్లి యాదగిరి, కుక్కల ఎల్లయ్య, జానీ, భూక్యా శ్రీను, చల్ల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వ్యాయామ విద్య ఉపాధ్యాయుల శిక్షణ




**గణపురం ప్రజాజ్యోతి మే 24:**
గణపురం మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజుల నుండి వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని సెంటర్ ఇంచార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి డిఆర్పిలు ఎంతో కష్టపడి ప్రణాళిక బద్ధంగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని వారిచ్చిన శిక్షణ పట్ల హర్షం వ్యక్తం చేశారు పాఠశాల విద్యాశాఖ పక్షాన శిక్షణ ఇచ్చిన నలుగురు డిఆర్పి లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ఘనంగా సన్మానించారు సన్మాన గ్రహీతలు సిరంగి రమేష్ తమ్మనవేని రాజయ్య సూదం సాంబమూర్తి నూకల లింగయ్య మాట్లాడుతూ ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరికీ శిక్షణను ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇద్దరు వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు జి విజిత గుండెల్లి రాజయ్యలకు బెస్ట్ పార్టిసిపేషన్ అప్రిసియేషన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఊరుగొండ ఉప్పలయ్య డిఆర్పిలు సిరంగి రమేష్ తమ్మనవేని రాజయ్య సూధం సాంబమూర్తి నూకల లింగయ్య పాఠశాల స్థానిక ఫిజికల్ డైరెక్టర్ కోసరి సరిత జి సురేష్ జి విజిత సరస్వతి ప్రసాదు గాజర్ల శ్రీనివాస్ స్వరూప రాణి జ్యోతి సందీప్ రెడ్డి పూర్ణిమ సుమత హేమలత రాజేశ్వరి సంగీత రాజబాబు రవళి సులోచన తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ముందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు



భీమదేవరపల్లి: మే 25 ప్రజా జ్యోతి....
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి విశ్వవిద్యాలయ కళాశాల వరంగల్ భీమదేవరపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి ఏ పద్మ ఆధ్వర్యంలో శనివారం 'రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు' శీర్షిక అనే అంశంపై రైతుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రొఫెసర్ డా. బి. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ భూసార పరీక్షలు ,యూరియాను తగ్గించి వాడటం ,నత్రజని ప్రత్యమ్నాలు ,జీవన ఎరువుల వాడకం, పచ్చి రొట్టెను ఎలా ఉపయోగించాలి అని వాటి పై వివరించారు. ఉద్యానవన, వ్యవసాయ పంటలను కూడా రైతులు వేసుకోవాలని సూచించారు. మల్చింగ్, డ్రిప్పు , స్ప్రింక్లర్ , కూరగాయలకు పందిరి సాగు, పండ్ల తోటల పెంపకం , పామ్ ఆయిల్ , పండించే విధానాల పై రైతులకు వివరించారు.భీమదేవరపల్లి వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ ద్వారా జీలుగా పంటను వేసుకుని నేలను రక్షించుకోవాలని ,పి ఎస్ బి జీవన ఎరువు వాడకం రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. రసాయన మందులను అవసరం మీదకే ఉపయోగించాలని ,సాగునీటినీ ఆదా చేయాలని, పంట మార్పిడి ద్వారా నేలను కాపాడుకోవాలని, విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుమందులు కొన్నప్పుడు రసీదులు తీసుకోవాలని తీసుకున్న రసీదులను భద్రపరుచుకోవాలని చెట్లను కాపాడాలని , వరి పంటలో ముఖ్యమైన పురుగులు తెగులకు చేపట్టవలసిన చర్య లు వివరించారు. ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్గా పనిచేస్తున్న సారంగం మాట్లాడుతూ వరిలో నేరుగా విత్తనాలు విత్తే పద్ధతి, పచ్చి రొట్టె ఎరువుల ప్రాముఖ్యత విత్తన ఉత్పత్తి నీల సంరక్షణ ఉపయోగం మొదలగు వాటి మీద మాట్లాడారు. రైతుల సర్వే నమోదు వివరములు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఈఓ కమలహాసన్, సంపత్ కుమార్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ముత్తారం గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి.



రాయపర్తి, మే 24, ప్రజా జ్యోతి:
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఇటీవల వివిధ. అనారోగ్య కారణాలతోమృతిచెందినసంగెమ్ యాకయ్య,మచ్చ కొమురయ్య(లైబ్రరీ) వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒకొక్క కుటుంబ నికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు గుడ్ల గురునాథం, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత రవి, మైస వెంకటేశం,ఉబ్బని మధు, చందు లక్ష్మణ్, ఉబ్బని కిషోర్, పిరని రాజులి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



బయ్యారం మే 24 ప్రజా జ్యోతి:
మహబూబాబాద్ జిల్లా య్యారం మండల కేంద్రంలో స్థానిక క్రీడా మైదానం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ప్రియతమ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో ఇంకా ఉన్నతమైన పదవులను అవరోదించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, పార్టీకి సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకుపల్లి నరసయ్య, వీరబోయిన సంపత్, పగడాల శ్రీను, సుమన్, భాష, బరిగల ఉపేందర్, కాకి శ్రీను, షరీఫ్, సూరం రవీందర్ రెడ్డి, కమల్, ఇమ్మడి వెంకన్న, వీరబోయిన సంపత్, చెరుకుపల్లి వెంకన్న, నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 26,27న రాజీవ్ యువ వికాస పథకం జాయింట్ స్క్రీనింగ్

**- వెంకటాపూర్ ఎంపిడిఓ రాజు**



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26,27 తేదీలలో రాజీవ్ యువ వికాస పథకం కోసం ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న దరఖాస్తు దారులకు మండల లెవల్ కమిటి ద్వారా జాయింట్ స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు వెంకటాపూర్ ఎంపిడిఓ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..వెంకటాపూర్ మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ,బిసి,మైనారిటీ,ఇబిసి./ఇడబ్ల్యూఎస్ వర్గాల వారికి స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వ పథకాలు పొందుటకు ప్రభుత్వ సబ్సిడీకై టిఎస్ఒబిఎంఎం ఎస్ వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకున్న వారు హాజరుకావాలని కోరారు. టిజిబి ములుగు,ఎస్బిఐ ఇంచర్ల బ్యాంకు పరిధిలో వారు మే 26న,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఘనపూర్,టిజిబి వెంకటాపూర్ బ్యాంకు పరిధి వారు మే 27న ఉంటుందని తెలిపారు.ఎస్సీ అభ్యర్థులు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు,ఎస్టీ అభ్యర్థులు మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు,బిసి అభ్యర్థులు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు,ఇబిసి, మైనారిటీ,క్రిష్టియన్ మైనారిటీ అభ్యర్థులు సాయంత్రం 4 గంటల నుండి సాయంత్రం 5 గంటల సమయంలో హాజరు కావాలని సూచించారు.

## ప్రభుత్వాలు సహకార సంఘాలు బలోపేతం కోసం కృషి చేస్తుంది

**జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి**



పాలకుర్తి మే 24/ ప్రజా జ్యోతి /
మండలంలోని ఎల్లా రాయిని తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సంఘం చైర్మన్ గోనే మైస్ రెడ్డి అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిసిఓ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అంత ర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాల బలోపేతం కోసం ఎంతగానో కృషి చేస్తుందని, రైతులకు పంట రుణాలు, ఎరువులు ,విత్తనాలు, ధాన్యం కొనుగోలుతో సంఘాలను బలోపేతం చేయుటకు బహుళార్ధ సేవా సహకార సంఘాలుగా ఎదుగుటకు సహకార సంఘాలకు కామన్ సర్వీస్ సెంటర్, జన్ ఔషధీ కేంద్రాలు, ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్,ఎన్నో సేవలు చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయన్నారు. సంఘ సభ్యులు ఈ సేవలను వినియోగించుకుని సంఘాలను బలోపేతం చేయుటకు సహకరించాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో ఈరవెన్ను, తొర్రూరు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించినారు. ధాన్యాన్ని రైస్ మిల్లులకు తొందరగా తరలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈవో మాసంపల్లి రణధీర్, స్టాఫ్ అసిస్టెంట్ రాజేందర్, సంఘ సభ్యులు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముదిరాజుల సింహగర్జన...

**- సభను విజయవంతం చేయండి - తక్కల్ల నరేష్ ముదిరాజ్**

దామెర, మే24 (ప్రజాజ్యోతి):
ములుగు జిల్లా వెంకటాపూర్ లో ఆదివారం జరిగే ముదిరాజ్ సింహ గర్జన సభ మరియు చైతన్య ర్యాలీని విజయవంతం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(ఎం.ఈ.పి.ఏ) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్ల నరేష్ ముదిరాజ్ శనివారం పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ ఉద్యోగులు, ప్రముఖులు, ఇతర రంగాలలో పనిచేసే ముదిరాజు కులస్తులు అధిక సంఖ్యలో హాజరై ముదిరాజుల ఐక్యతను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో విద్యార్థులకు బోధించాలి

**-ఎంఈఓ రవికుమార్**



గూడూరు,మే24(ప్రజాజ్యోతి): ఐదు రోజుల మండల స్థాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఐదు వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో బోధించాలని మండల విద్యాధికారి రవికుమార్ అన్నారు.ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షన కార్యక్రమంలో భాగంగా శనివారం గూడూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షన ముగిసింది.ఈ శిక్షన ముగింపు కార్యక్రమానికి జిల్లా రిసోర్స్ పర్సన్ వీరన్న సందర్శించి ఉపాధ్యాయులకు పలు సలహాలు,సూచనలు అందించారు.అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ రవికుమార్ హాజరైనారు.అనంతరం ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, నూతన శిక్షణ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న పలు అంశాలను పాఠశాలల్లో అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ట్రైనింగ్ భాగస్వాములకు బహుమతులు అందించారు. అదేవిధంగా ఈ సంవత్సరం రిటైర్ అయ్యే ఉపాధ్యాయులను,రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ఉపాధ్యాయులకు ఎంఈఓ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు,ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిఆర్పిలు, ఎంఆర్సి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు,సిబ్బందికి,పండ్లు పంపిణి

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిగే సతీష్ గౌడ్**



గూడూరు,మే24(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ గౌడ్ శనివారం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి,పండ్లు,బ్రెడ్,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం అవుతుందని,కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంకల్పంతో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా బీసీల హక్కుల కోసం,సంక్షేమం కోసం,ఆయన ఎంతో కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో మహేష్ కుమార్ గౌడ్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.

# శ్మశాన వాటికలు డంపింగ్ యార్డ్...శ్మశాన వాటికను పట్టించుకోండి

**-ఇబ్బంది ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలు-శ్మశాన వాటికలో వసతులు కరువు**







నర్సంపేట,మే24,ప్రజాజ్యోతి: మహా ప్రభో అసంపూర్ణంగా నిర్మాణమైన శ్మశాన వాటిక నర్సంపేట మున్సిపాలిటీలోని వరంగల్ రోడ్డు,మాదన్నపేట రోడ్డు, సమీపంలో ఉన్న శ్మశాన వాటిక నిర్మాణం పేరుతో ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్ చేతులు కలుపుకొని తూతూ మంత్రంగా నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారు.జిల్లా వ్యాప్తంగా ఈజీఎస్ కింద వైకుంఠధామాల నిర్మాణాలు పెద్దఎత్తున సాగుతున్నప్పటికీ జిల్లా కేంద్రమైన నర్సంపేట మున్సిపాలిటీలలో మాత్రం శ్మశాన వాటికల పరిస్థితి మరీ దయనీయంగా ఉందంటున్నారు. అంతిమ సం స్కారాలు సైతం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోలేని పరిస్థితి ఇక్కడ నెలకొందంటున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన నర్సంపేట మున్సిపాలిటీలో దాదాపు లక్షన్నర మంది వరకు జనాభా ఉన్నప్పటికీ దీనికి సరిపోయే సంఖ్యలో శ్మశాన వాటికలు లేకపోవడం, అలాగే ఉన్న శ్మశాన వాటికల్లో కనీస సదుపాయాలు లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో క్రమంగా వైకుంఠధామాల నిర్మాణాలు పూర్తవుతుండడంతో అక్కడి ప్రజలకు అంతిమ సంస్కారాల విషయంలో సమస్యలు ఎదురవ్వడం లేదంటున్నారు. అయితే మున్సిపాలిటీల్లో మాత్రం జనాభాకు అనుగుణంగా శ్మశాన వాటికల్లో కనీసస్థాయి సౌకర్యాలు కల్పించలేకపోతున్నారన్న ఆరోపణలున్నాయి. ఆయా మున్సిపాలిటీలు ప్రతీ బడ్జెట్‌లోనూ శ్మశానవాటికల అభివృద్ధి కోసం పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నాయే తప్పా నిధులు విడుదల చేయక పోవడంతో పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదు. జిల్లా కేంద్రమైన నర్సంపేట పట్టణంలో శ్మశానవాటికల్లో సమీపవార్డులకు సంబంధించి మృతి చెందిన వారి దహన సంస్కారాలను నిర్వహిస్తారు. అయితే శ్మశానవాటికలో కొంతమేరకు సౌకర్యం ఉన్నప్పటికీ నర్సంపేట పట్టణంలోని దాదాపు 24 వార్డులకు సంబంధించి దహన సంస్కారాలు నిర్వహించే శ్మశానవాటిక పరిస్థితి మాత్రం దయనీయంగా ఉందంటున్నారు.

**శ్మశాన వాటికలు డంపింగ్ యార్డ్**

హిందూ శ్మశాన వాటికను చెత్త డంపింగ్ యార్డ్‌గా మార్చడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డంపింగ్ యార్డ్‌లో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన భయంకరమైన చెత్త వల్ల ప్రజాజీవనం కాలుష్యభరితమై, భూగర్భ జలాలు, పర్యావరణం పూర్తిగా కాలుష్య భరితంగా మారిందన్నారు.తడి చెత్త, పొడి చెత్త ను ఇక్కడ వేరు చేసి, పొడి చెత్తలో రీసైక్లింగ్ కి పనికొచ్చే సీసా లాంటివి విక్రయించాలని, తడి చెత్తను కంపోస్ట్ ఎరువు గా మార్చి విక్రయించాలని సంకల్పించారు. అనంతరం కాలం గడుస్తున్న కొద్దీ డంపింగ్ యార్డ్ లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం కాకుండా విచ్చలవిడిగా డంపింగ్ యార్డ్ లో పోస్ట్ కాల్చుతున్నారు. డంపింగ్ యార్డ్ కు ఆనుకుని ఉన్న కాలనీల మీదుగా పెద్ద ఎత్తున పొగ విరజిమ్ముతుంది. కొన్ని సందర్భాల్లో ఈ పొగ దెబ్బకు పక్కనే ఉన్న కాలనీవాసులు ఆసుపత్రి పాలవుతున్నారు. డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి దూరంగా తరలించాలని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగతో నరకం అనుభవిస్తున్నామని, వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తగిన చర్యలు చేపట్టి డంపింగ్ యార్డ్ ను నివాస ప్రాంతాల నుండి తరలించి ఆరోగ్యాలు కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**శ్మశాన వాటికలో వసతులు కరువు:** శ్మశాన వాటిక వద్ద దహన సంస్కారాలు అయిన తర్వాత స్నానం చేయడానికి నీళ్లు లేక,నీటి పైపులు చెడిపోవడంతో పట్టణ ప్రజలు కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.గత ప్రభుత్వం పట్టణంలో లక్షలాది రూపాయలు వెచ్చించి వైకుంఠ దామాలను ఏర్పాటు చేసి,అన్ని సౌకర్యాలను కల్పించిన తరుణంలో నర్సంపేట మున్సిపల్ పరిధిలో అన్ని సౌకర్యాలతో వైకుంఠధామములను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలిసిన బాధ్యత అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఉంది.కానీ వైకుంఠధామం నిర్మాణం విషయంలో అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకునే పరిస్థితి లేదని పలువురు ప్రజలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. పట్టణంలో శ్మశాన వాటికలు ఉన్నా కానీ,ఈ శ్మశాన వాటికలో మృతదేహం వెంటవచ్చే వారికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో వారంతా తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా వేసవికాలంలోనూ, వర్షకాలంలోనూ ఇక్కడ దహన సంస్కారాలు నిర్వహించడం ఇబ్బందికరంగా మారుతోందంటున్నారు. ఒకేసారి రెండుమూడు శవాలకు పైగా వస్తేమాత్రం పరిస్థితి మరింతఘోరంగా ఉంటుందన్న అభిప్రాయాలున్నాయి. శ్మశాన వాటికల్లో సైతం కనీససౌకర్యాలు కరువయ్యాయంటున్నారు. ఇక్కడ స్నాన వాటికలను నిర్మించినప్పటికీ అవిసక్రమంగా పనిచేయడం లేదన్న విమర్శలున్నాయి. అలాగే తాగునీటి సౌకర్యం గాని, షెడ్లు గాని లేకపోవడం, ప్రత్యేకంగా శ్మశానఘాట్లు నిర్మించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. అన్నిశ్మశాన వాటికల్లో పిచ్చిమొక్కలు, చెత్తచెదారం పేరుకుపోతుండడం సహజంగా మారుతోంది. దహన సంస్కారాల అనం తరం అక్కడి పరిసరాలను శుభ్రం చేసే సిబ్బంది లేకపోవడం,శ్మశాన వాటికలు వెళ్లాలంటేనే ప్రజలు నీళ్ల లేక,పిడం పెట్టుకోవడానికి స్థలం లేక, ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

# అజహర్ ను సన్మానించిన బయ్యారం రామాలయ కమిటీ

బయ్యారంమే 24. ప్రజా జ్యోతి: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన షేక్. అజహర్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తు ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని తన స్వగ్రామానికి తిరిగి వచ్చాడు.ఈ విషయం తెలుసుకున్న బయ్యారం రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్ అజహర్ ను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరరావు,సభ్యులుమధు,వైఎస్,సత్తిబాబు,పెద్దినేనివెంకటేశ్వరరావు,ఉప్పలయ్య,బాబురావు,వెంకటనారాయణ,తిరుపతి రావు,గోపాల్,మల్లయ్య,నాగు,నర్సయ్య,సుమన్,నరేందర్,లింగయ్య ముస్లిం పెద్దలు షరీఫ్,బాబా,బాషా మీరా,కమల్, నాగుల్



మీరా,జిలాని తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**వెంకటాపురం,మే 24 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడుతున్న పేదవాళ్ళు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను శనివారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు లబ్ధిదారులైన బట్ట లక్ష్మీదేవి వాడగూడెం రూ. 1,60వేలు,నూకల నరసింహారావు వాడగూడెం రూ. 52,500,కోలా నాగేంద్రప్రసాద్ వెంకటాపురం రూ. 60,వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,మాజీ జడ్పిటిసి పాయం



రమణ,పిఎసిస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బి-బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, బాలసాని వేణు,బాలసాని శ్రీనివాసరావు,తోట శ్రీను, మద్దుకూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ఈనెల 31న హైద్రాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ అడిటోరియంలో తెలంగాణ జర్నలిస్టు? ఫోరం(టిజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ వేడుకల వాల్‌పోస్టర్లను ములుగు జిల్లాకేంద్రంలో టియుడబ్ల్యు జే(హెచ్ 143) జర్నలిస్టు యూనియన్ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిఆర్ లెనిన్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం తమ యూనియన్ పనిచేస్తుందని అన్నారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రఏర్పాటులో టియుడబ్ల్యుజే ముఖ్య పాత్ర పోషించిందని,నాటి ఆంధ్ర పాలనలో సీఎంగా కిరణ్‌కుమార్‌రెడ్డిని రాయిని గూడెం రచ్చబండ సభలో కేయు విద్యార్థులతో కలిసి జై తెలంగాణ నినాదాలు చేసి చెప్పులు విడిచిపెట్టి హెలిక్యాప్టర్ ఎక్కించిన ఘనత ములుగు జర్నలిస్టులదని గుర్తు చేశారు. పోరాటాల గడ్డలోని జర్నలిస్టులంతా ఒకే తాటి పైకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. 31న జరిగే రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో ములుగు జిల్లా నుండి జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ములుగు జిల్లా నూతన అడహక్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా దూడబోయిన రాకేశ్ యాదవ్,కోశాధికారిగా గాదం దేవేందర్ యాదవ్, మహిళా విభాగం కో కన్వీనర్‌గా పెండ్యాల ఇందిరాదేవి,కోకన్వీనర్లుగా చుంచు రవి,బోయినపల్లి శ్రీధర్‌రావు,పోలోజు రామ్మూర్తి,మాట్ల సంపత్, తోట అనిల్‌లను ఎన్నుకున్నారు. గోవిందరావు పేట మండల కోకన్వీనర్లుగా వేముల సతీశ్, గుండెబోయిన అనిల్, వెంకటాపూర్ మండల కో కన్వీనర్‌లుగా దేశిని మహేందర్‌గౌడ్,మురళి, ఏటూరునాగారం డివిజన్ కోకన్వీనర్‌గా ఎండి. అబ్జల్ పాషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అడహక్ కార్యవర్గం సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు లెనిన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు నర్ర రఘువీర్, గజ్జి రాజేశ్,గున్నాల తిరుమల్‌రెడ్డి,బైకాని వేణు, కోరె అరవింద్,మనోజ్ కుమార్,పొన్నం స్వామి, ఆవుల వెంకన్న,భిక్షపతి, హరీశ్‌గౌడ్,కెత్తె ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ప్రతి ఇంట్లో భగవద్గీత గ్రంధాలు ఉంచుకోవాలి

### శ్రీ కృష్ణ భగవాన్ పూజా సత్సంగ కార్యక్రమం

### ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యులు

**ఎల్కతుర్తి మే 24 ( ప్రజా జ్యోతి):**
ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ. హనుమకొండలో దుర్గాదేవి కాలనీలో శ్రీలత ఇంటి వద్ద శ్రీకృష్ణ పూజ మరియు సత్సంగం కార్యక్రమంలొ పాల్గొని ప్రతి ఇందువు ఇంట్లో భగవద్గీత గ్రంథం ఉండాలని చదివి జ్ఞానం తెలుసుకొని ఆచరించాలని తెలియచేశారు అలాగే త్రైత సిద్ధాంత భగవద్గీత లో ఉన్నటువంటి పురుషోత్తమ ప్రాప్తియోగము 16, 17 శ్లోకాల లో ఉన్నటువంటి క్షర అక్షర పురుషోత్తమ ముగ్గురు పురుషులకు సంబంధించినటువంటి దైవ జ్ఞానాన్ని వివరించుకొని క్షరడు గా ఉన్న జీవుడు అక్షరని తో అనగా ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొని ఆత్మలో కలిసి పురుషోత్తమునిగా ఉన్నటువంటి పరమాత్మలో కలవడమే ఐక్యమవడమే మోక్షమని జీవుని ప్రధాన లక్ష్యం మోక్షం చెందడమే అని దైవ జ్ఞానాన్ని ఈ సందర్భంగా వివరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి



ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి సభ్యులు, శ్రీలత, రాణి, తనుష, దివిజ, క్షేత్రజ్ఞ,దీకొండ స్రవంతి రాకేష్, మోక్షజ్ఞ, రీశాంత్, శివ నారాయణ సింగ్, రేవతి, వెంకట్, కల్పన, భవిజ్ఞ, అనిత, యాదగిరి, లక్ష్మి, గౌరీశ్వరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ మే : 24(ప్రజా జ్యోతి) :**భూ..భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈ నెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ దేశాయిపేట లోని



సికేఎం కళాశాలలో 315 లైసెన్స్ సర్వేయర్ల అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్ర స్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన సర్వేయర్లు శిక్షణ తరగతులకు హాజరై భూ భారతి చట్టంపై సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న తహశీల్దార్

### - సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వెంకటాపురం,మే 24 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన తహశీల్దార్ల బదిలీల్లో భాగంగా ఇంతకాలం ఈ ప్రాంతంలో విధులు నిర్వహించిన వెంకటాపురం తహశీల్దార్ పి లక్ష్మి రాజయ్య పార్టీలకతీతంగా ప్రజలకు అందించిన సేవలకు బదిలీపై వెళు న్న ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,మాజీ జెడ్పిటిసి పాయం రమణ,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బి-బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,బాలసాని వేణు,శ్రీనివాసరావు,హమీద్ మురళి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

### - కనిపిస్తే సమాచారం అందించండి

### - వెంకటాపురం ఎస్సై తిరుపతిరావు



**వెంకటాపురం,మే 24 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పెంకవాక గ్రామానికి చెందిన మడే లక్ష్మయ్య(50)నిత్యం మద్యం సేవిస్తూ ఇంటి బాధ్యతలను పట్టించుకోకుండా తిరుగు తుండేవాడు. అతని భార్య మడే సీత మద్యం తాగొద్దని ఎన్నిసార్లు చెప్పినా వినకుండా మద్యం సేవిస్తూ ఉండేవాడని,ఈ క్రమంలో ఈనెల1న అధికంగా మద్యం సేవించిన లక్ష్మయ్య తన భార్యతో గొడవపడి క్షణికావేశంలో ఇంటి నుండి వెళ్లిపోయాడు. అతని భార్య,బంధువులు అందరూ కలిసి ఇప్పటివరకు వెతికిన అతని జాడ దొరకపోవడంతో లక్ష్మయ్య తమ్ముడు మడే పాపారావు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించామని,ఎవరికైనా ఇతని జాడ తెలిస్తే వెంకటాపురం పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నెంబర్లు 8712670098,8712670099 గా తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ఎస్సైకి అప్పగించిన బస్టాండ్ కంట్రోలర్

**ఎల్కతుర్తి మే 24( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో శనివారం రోజున మోత్కుపల్లి గ్రామానికి చెందిన గొర్ల స్వరూప భర్త కుమారస్వామి మాజీ సర్పంచ్ ఎల్కతుర్తి బస్టాండ్ లో బస్సు ఎక్కే క్రమంలో లో ఫోను బస్టాండ్ లో మర్చిపోయారు. హ ఫోనును చూసిన ఎల్కతుర్తి బస్టాండ్ కంట్రోలర్ మండ వెంకటేశ్వర్లు హ సెల్ ఫోన్ ను తీసుకొని ఎల్కతుర్తి ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్ కి అప్పగించగా ఆ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి సమాచారం ఇచ్చి అట్టి ఫోన్ అప్పగించారు. నిజాయితీ ప్రదర్శించిన కంట్రోలర్ వెంకటేశ్వర్లు ని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అభినందించారు.



## పిడుగుపాటుతో పాడి ఆవు మృతి

**భీమదేవరపల్లి, మే 24 ప్రజా జ్యోతి....** మండల కేంద్రంలోని భీమదేవరపల్లి గ్రామంలో శనివారం ఉదయం ఉధృతంగా కురిసిన ఉరుములు, మెరుపులతో కురిసిన వానలో పిడుగు పడి పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు పోలు ఐలయ్యకు చెందిన ఆవు పొలం పక్కనే ఉన్న కొట్టంలో ఉండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సంఘటన సమయంలో మిగతా పశువులకు ఎటువంటి ప్రమాదం జరగకపోయినా, ఒక్క ఆవు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిందని బాధితుడు తెలిపారు. ఈ పాడి ఆవు విలువ సుమారు రూ. 80,000 ఉంటుందని, కుటుంబ ఉపాధికి ప్రధాన ఆదాయ వనరుగా ఉండేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యంతో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న తనలాంటి రైతులకు ప్రభుత్వం నుంచి తక్షణంగా ఆర్థిక సాయం అందించాలని ఐలయ్య కోరారు. గ్రామస్థులు ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపరిహారం అందించాలన్నారు.



## ప్రత్యామ్నాయ పంటల్లో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యతనివ్వాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, మే 24, (ప్రజాజ్యోతి):** రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ఈ సాగులో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై “బంగారు రైతు” అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్ లోని కె.ఎస్.ఎల్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్లో వరి వేస్తే మరో సీజన్లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీని బిందు సేద్యం కోసం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3000 ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులు లాభాలను ఆర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా సంస్థ సీఈవో సిద్ధాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్ పాల్గొన్నారు.

## టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎల్కతుర్తి మే 24 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం సర్కిల్ సెంటర్ వద్ద టి పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. సర్కిల్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, అనంతరం ఎల్కతుర్తి బస్టాండ్ లో ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజీ, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్( బక్కి) బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్, మాజీ యూత్ మండల అధ్యక్షులు అంబాల స్వామి, బచ్చు బాపురావు, బావుపేట, వల్బాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని రవీందర్, కట్కూరి గౌతమ్, తంగేళ్లపల్లి కొమురయ్య, పున్నం చందర్, సీతార హోటల్ రమేష్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పులుగు కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నేత జె.ఎస్.ఆర్.

**భీమదేవరపల్లి మే 24 ప్రజా జ్యోతి....** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలానికి చెందిన ముల్కనూర్ గ్రామంలో ఇటీవల హృదయ విదారకంగా మృతి చెందిన మాజీ రిపోర్టర్, బీజేపీ నాయకుడు పులుగు కరుణాకర్ రెడ్డి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జె.ఎస్.ఆర్. పరామర్శించారు. ఈ సందర్భంగా కరుణాకర్ కుమారుడు అనూప్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. తండ్రి మరణానికి దారితీసిన పరిస్థితులు, ఆరోగ్యపరమైన విషయాలు, సమస్యల పై ఆరా తీశారు. కుటుంబం మనోధైర్యంతో ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కరుణాకర్ సేవలు రాజకీయ రంగంలో , జర్నలిజం లో చిరస్మరణీయమని కొనియాడారు. మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జె.ఎస్.ఆర్ మాట్లాడుతూ, సేవా దృక్పథంతో పని చేసిన వ్యక్తి అని, ఆయన లేకపోవడం బీజేపీకి తీరనిలోటు, అని తెలిపారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు తగిన శక్తి, సహనం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్, పార్టీ నాయకులు బిక్షపతి, ఐలయ్య, శ్యామ్, సాయి, అజిత్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్ భారత సైన్య ధైర్యానికి, తిరుగులేని శక్తికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం

- -మన జవాన్లు సరిహద్దుల్లో ప్రాణాలను ప్రాణంగా పెడితేనే మనం ప్రశాంతంగా ఉన్నాం
- -ఇది తాత్కాలిక విరామ గర్జన కాదు, ఉగ్రవాదుల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే ప్రళయ గర్జన
- -భారత సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి, వారికి శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నాం
- -చొప్పదండి తిరంగా యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి




**చొప్పదండి, మే 24 (ప్రజా జ్యోతి)::** ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం ధైర్యానికి, వారి తిరుగులేని శక్తికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, 140 కోట్ల భారతీయులకుగర్వకారణమని, సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని, వారికి శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఇచ్చిన తిరంగా యాత్ర పిలుపు మేరకు శనివారం రోజున చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో తిరంగా యాత్ర ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ అనంతరం భారత్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందన్నారు. దాయాది దేశానికి, ఉగ్రవాదులకు ఇది తాత్కాలిక విరామ గర్జన కాదు, వారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే ప్రళయ గర్జన లాంటిదన్నారు. భారత సైనికులు తమ ఉగ్రరూపంతో పాకిస్తాన్ ముష్కరులగుండెల్లో బీభత్సాన్నిసృష్టించిందన్నారు. పిరికిపంద శత్రువులు సరిహద్దులు దాటి చేసిన దుర్మార్గానికి ప్రతిగా, మన జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉగ్రవాదుల గుండెల్లో భీకరమైన ప్రకంపనలు సృష్టించిందన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మీడియా సమావేశంలో ఉద్వేగంతో చేసిన ప్రకటన ప్రతిభారతీయుడి నరాల్లో విద్యుత్తులాప్రవహించిందన్నారు. మేము శాంతినిఆరాధిస్తాం. కానీ, మా సహనాన్ని బలహీనతగా భావిస్తే, అది వారి జీవితాల్లో చేసిన అతి పెద్ద పొరపాటు అవుతుంది! మా దేశం జోలికి వస్తే, వారి ఉనికిని ఈ భూమిపై లేకుండా చేస్తాం! మా జవాన్ల కళ్లల్లో ప్రతీకార జ్వాలలు రగులుతున్నాయి, వారి చేతులు శత్రువుల రక్తంతో తడవడానికి సిద్ధంగా ఉన్నాయి!” అని ఆయన చేసిన హెచ్చరిక యావత్ దేశానికి ఒక యుద్ధ నినాదంలా వినిపించిందన్నారు. పెద్దన్న పాత్ర పోషిస్తూ బెదిరింపులకు పాల్పడే వారికి, ఇది మర్యాదపూర్వక సూచన కాదు, హెచ్చరిక! మీ గౌరవాన్ని మీరే కాపాడుకోండి, లేదంటే మా సింహాల గర్జన మీ అహంకారాన్ని బూడిద చేస్తుంది అని వ్యూహాత్మకంగా చెప్పారనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన దారుణ దాడి ఇంకా మన మదిలో మెదులుతుండగానే, భారత సైన్యం తన భీకరమైన ప్రతీకారంతో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిందని , ఉగ్రముకల స్థావరాలు, ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా “ఆపరేషన్ సింధూర్”తో వేట మొదలుపెట్టి విజయం సాధించిందన్నారు. భారత సైన్యం తన ఖచ్చితమైన దాడులతో జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ యొక్క ఉగ్రవాద సామ్రాజ్యానికి పునాదులు కదిలించడం చారిత్రక విషయమన్నారు.”ఆపరేషన్ సింధూర్”తో భారత సైన్యం 9 ఉగ్రవాదుల స్థావరాలను భూస్థాపితం చేసిందన్నారు.